



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 12 | జనవరి | 2026 ◆ పేజీలు : 4

# రాష్ట్రంలో నివాసయోగ్య నగరంగా ఖమ్మం

**54వ డివిజన్ లో ఎన్టీఆర్ పార్క్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాష్ట్రంలో నివాస యోగ్య నగరంగా ఖమ్మం ముందు వరుసలో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మ ంత్రివ ర్యులు, ఆ దివార ం ఖమ్మం నగరం 54వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్ ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన పార్క్ ను మంచిగా నిర్వహణ చేస్తూ,ఇంకనూ కావాల్సిన సిసి కెమెరాలు, గ్రాస్ కార్పెట్ తదితరాలను సమకూర్చుకోని అభివృద్ధి పర్చుకోవాలన్నారు.రోడ్లను ఆక్రమించుకోవద్దని, పేదలకు గృహ వసతి కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రోడ్ల విస్తరణకు సహకరించాలని అన్నారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు పెట్టడంతో సమస్యలు వస్తున్నాయని,అధికారుల



మిగతా 2 లో...





# అంతర్జాతీయ సైబర్ క్రైమ్ ముఠా అరెస్టు

**పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ ముఠా సైబర్ దోపిడీ @ రూ. 547.00 కోట్లు**

- అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్ల ద్వారా మోసం
- తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- 24 మందిపై కేసు నమోదు, కేసులో మొత్తం 18 మంది అరెస్టు
- క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న దర్యాప్తు
- ఎవరిని ఉపేక్షించేది లేదు
- సైబర్ నేరగాళ్ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి
- వియం బంజారా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ చౌదరి అండ్ ముఠా దోపిడీ చేసిన నగదు మొత్తం రూ. 547.00 కోట్లుగా ఖమ్మం జిల్లా పోలీసులు తేల్చారు. ఈ ముఠా సైబర్ దోపిడీకి సహకరించిన మొత్తం 18 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పెనుబల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.సీపీ సునీల్ దత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 24వ తేదీన సత్తుపల్లి మండలం తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన పేరుతో

మిగతా 2 లో...

# తూకాల్లో తేడాలుంటే కఠిన చర్యలు

- మధిర తూనికల కొలతల శాఖ ఇన్స్పెక్టర్. కే .సుభాష్

**మధిర, ప్రజాజ్యోతి :** తూనికలు కొలతల్లో తేడాలు ఉంటే చట్ట పరిధిలో కఠినంగా చర్యలు తీసుకుంటామని తూనికలు కొలతల శాఖ మధిర ఇన్స్పెక్టర్ కే. సుభాష్ హెచ్చరించారు. ఆదివారం మధిర పట్టణంలో మాంసం దుకాణాలు కూరగాయల దుకాణాలు వర్తక వ్యాపారాలు దుకాణ సముదాయాలు



మిగతా 2 లో...



# మాట ఇచ్చాడు.. పనులు ప్రారంభించాడు... మధుబాబు

- చక చకా అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆనందోత్సవములో గంగారం గ్రామ ప్రజలు

2 లో...

# విప్లవానికి ఊపిరి పోసిన ఉద్యమ నాయకుడు ఓబన్న

**- ఎమ్మెల్యే రాగమయి**

- ఘనంగా ఓబన్న జయంతి వేడుకలు



2 లో...

## తూకాల్లో తేడాలుంటే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

చేపల మార్కెట్లో పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలకు సిబ్బందితో సహా వెళ్లిన ఆయన ఆయా దుకాణాలలో తూకాల కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ ఖాటా లను చట్టబద్ధంగా ధ్రువీకరించిన బరువులతో తనిఖీలు చేశారు. చేపల వ్యాపారులు కొంతమంది ఇప్పటికీ త్రాసు(కాటా తరాజు) ను ఉపయోగించడం గుర్తించిన ఆయన తూకాలలో తేడాలకు ఆస్కారం ఉండే త్రాసులను ఉపయోగించరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలలో కాంటాలకు స్టాంపింగ్ లేకపోవడంతో 10 దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసి జరిమాణాలు వేసినట్లు తెలిపారు. తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన లైసెన్సుడు వేయింగ్ మిషన్ల అమ్మకపు దారుల ద్వారానే కాటాలను కొనుగోలు చేయాలని, నిబంధనలకు అనుగుణంగా సీల్, స్టాంపింగ్ వేయించి వినియోగించాలని తెలిపారు. అలాగే వస్తు విక్రయాలకు సంబంధించి తప్పనిసరిగా ప్రతి వర్తకులు వ్యాపారి నిబంధనలను అమలు చేయాలని కంపెనీలు ఇచ్చే ధరలు ఇతర ఇన్వాయిస్ బిల్లులను తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. తూనికలు కొలతల్లో వస్తువిక్రయాలలో తేడాలను గమనించి తప్పనిసరిగా సదరు వ్యాపారస్తునిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలలో ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నివాసయోగ్య నగరంగా ఖమ్మం





(మొదటి పేజీ తరువాయి...)

ప్లాన్ ప్రకారం సహకరించాలని అన్నారు.ఇబ్బందులు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చిన విస్తరణతో అభివృద్ధి తో పాటు వ్యాపారాలు మంచిగా జరుగుతాయని అన్నారు.కొంతమందికి ఇబ్బంది కల్గిన, ఎంతో మందికి లబ్ది చేకూరుతుందని అన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలిపారు.తెలంగాణ లో ఖమ్మం నగరం ఒక్కటే నివాసయోగ్య నగరంగా మారిందని, శాంతి భద్రతలు, పచ్చదనం, పరిశుభ్రత పాటిస్తే అంత అభివృద్ధి సాధ్యమని అన్నారు. జాతీయ రహదారులు ఖమ్మం మీదుగా వెళుతున్నాయని,రాబోయే కొద్ది రోజుల్లో రాజమండ్రి కి గంటన్నర, హైదరాబాద్ కు రెండున్నర గంటల్లో వెళ్లొచ్చని అన్నారు.ప్రజలు రోడ్ల వెడల్పుకు సహకరిస్తే, ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, రోడ్ల వెడల్పుతో వ్యాపారం అభివృద్ధి తో పాటు, నగరం అందంగా ఉంటుందని మంత్రి అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యంగా వుండే నగరం అందించే బాధ్యత అందరిపై ఉందని, కాలుష్యం తగ్గించాలని, నగరాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు.ప్రజలకు ఉపయోగకరమైన పనులు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి అన్నారు.ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా,నూతన డ్రెయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 54వ డివిజన్ నందు 93.70 లక్షల రూపాయలతో పార్క్ అభివృద్ధి చేశామని అన్నారు. అన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు, నగరంలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు అన్నారు. నగరాన్ని పచ్చదనంతో,పరిశుభ్రంగా ఉంచేలే సహకరించాలని తెలిపారు.నగరంలోని అన్ని డివిజన్లలో ఫుట్ పాత్, పార్కుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా భోగి మంటలు,భోగి పండ్లతో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలలో మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల,కార్పొరేటర్లు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, డిఇ ధరణి కుమార్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాడు పనులు ప్రారంభించాడు... మధుబాబు





**సత్తుపల్లి జనవరి11(ప్రజా జ్యోతి):** ఆనాడు ఇచ్చిన మాట, ఈనాడు నెరవేరుస్తున్న పనుల అభివృద్ధి బాట మాట తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ ను గెలిపించండి గంగారాన్ని బంగారం లాగా మార్చుతాను అని మాట ఇచ్చిన మహనీయుడు, మహానుభావుడు, గంగారం గ్రామ విధేయుడు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన)వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి(మధుబాబు)పంచాయితీ ఎలక్షన్ ముందు గంగారం గ్రామ అభివృద్ధి ప్రణాళిక మేనిఫెస్టో అందరి సమక్షంలో,ఆలయం ముందు పూజలు చేసి ప్రజలకు తెలియ చేశారు.అదే మాట ప్రకారం వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తొ ఇంటిగ్రేటెడ్ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా ఆదివారం గురుభట్ల గూడెం సిసి రోడ్లు నిర్మాణ పనులు పూర్తి చేశారు. పాత హరిజనవాడ డ్రైనేజీలు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలోకి వచ్చినాయి.15వ బెటాలియన్ లో ఉన్న శివాలయానికి రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కామాక్షి అమ్మవారి దేవాలయానికి రేకుల షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇంత అభివృద్ధి పనులు వేగవంతంగా చేస్తున్న క్రమంలో దాసరి మధుమోహన్ రెడ్డిని ప్రజలు ఆరాధ్య దేవుడిగా భావిస్తున్నారు. గంగారం గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి, ఉపసర్పంచ్ బెజవాడ రాధా, పాలకవర్గ సభ్యులతోటి,గ్రామ పెద్దలతోటి నిర్మాణ పనులను చక చకా వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

# అంతర్జాతీయ సైబర్ క్రైమ్ ముఠా అరెస్టు

(మొదటి పేజీ తరువాయి...)

వలవిసిరి ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్, పోట్రు ప్రవీణ్, మేడ భానుప్రకాష్, మేడా సతీష్, మోరంపూడి చెన్నకేశవ అనే వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా రూ. 547.00 కోట్ల భారీ మొత్తాన్ని కొల్లగొట్టారని గుర్తించామన్నారు. కేసు విచారణలో భాగంగా నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్ ల కుటుంబ సభ్యుల, అనుచరుల బ్యాంక్ అకౌంట్లను పోలీసులు పరిశీలించగా దిగ్భ్రాంతి కలిగించే అంశాలు వెల్లడయ్యాయి. పోట్రు మనోజ్ కళ్యాణ్ బ్యాంకు ఖాతాలో రూ. 114.18 కోట్లు, అతని భార్య మేడా భానుప్రియకు చెందిన రెండు బ్యాంకు ఖాతాల్లో రూ. 45.62 కోట్లు, మనోజ్ కళ్యాణ్ బామ్మర్ది అయినటువంటి మేడా సతీష్ ఖాతాలో రూ. 135.48 కోట్లు,బొమ్మిడాల నాగలక్షి ఖాతాలో రూ.81.72 కోట్లు, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు అనే వ్యక్తికి చెందిన నరసింహా కిరాణం అండ్ డెయిరీ ఖాతాలో రూ. 92.54 కోట్లు, ఉడతనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ. 80.41 కోట్ల చొప్పున లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు.సత్తుపల్లి పరిసర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకులను ఉద్యోగాల కల్పన పేరుతో పిలిపించుకుని,ఉద్యోగం ఇచ్చి,ప్రముఖ బ్యాంకుల్లో ఖాతాను తెరిపించి, ఆయా అకౌంట్లలో క్రెడెన్షియల్స్ ను తీసుకుని నిందితులు కోట్ల రూపాయల సైబర్ క్రైమ్ నేరాల సొత్తును జమ చేయడానికి వినియోగించారు. ఈ నేరస్తులు అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా దేశంలోని పౌరులకు పెట్టు బడి, మ్యాట్రిమోనీ,రివార్డు పాయిం ట్లు, గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెట్లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసగించి,ఎవరైనా బాధితుడు వారి మాటలకు ఆకర్షించబడితే అతనిని వారి టెలిగ్రామ్ గ్రూపులలో సభ్యునిగా చేర్చి, తర్వాత వారికి మోసపూరిత లింకులు పంపి వారి అకౌంట్లో నుండి డబ్బులను ఖాళీ చేయడం జరుగుతుంది.మొదట సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన నేరపు సొత్తును, వీరి ఏజెంట్ల ద్వారా తెరిపించిన బ్యాంక్ అకౌంట్లోకి బదిలాయించేవారు. తర్వాత ఇట్టి సొమ్మును కొన్ని కరెంట్ ఎకౌంట్లోకి మార్చి, చివరగా తమ పర్సనల్ ఎకౌంట్లోకి అట్టి డబ్బులు చేర్చి, యూ ఎస్ డాలర్ మరియు క్రిపీతో కరెన్సీ రూపంలోకి మార్చినట్టుగా తేలినది. ఇట్టి కేసు విచారణలో భాగంగా మొదట పోట్రు ప్రవీణ్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగినది. అలాగే నిందితుల బ్యాంక్ అకౌంట్లో సహాయంతో వారికి ఎకౌంట్లు ఇచ్చి సహకరించిన పలువురు వ్యక్తులను, అకౌంట్స్ ను గుర్తించడం జరుగుతున్నది. క్షేత్రస్థాయిలో కేసు దర్యాప్తు కొనసాగుతుందని నిందితులెవరిని ఉపేక్షించేది లేదని చట్టపకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబర్ నేరగాళ్ళ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అత్యాశకుపోయి కేసుల్లో ఇరుకోవద్దని సూచించారు. ఈ సైబర్ నేరాల రాకెట్ లో నిందితులకు సహకరించినందుకుగాను సదాశివపాలెం, సీతారాంపురం, రామనగరం, తుమ్మూరు గ్రామాలకు చెందిన జుంజునూరి శివక్రిష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాధు పవన సందీప్, సాదు సంధ్య, సాధు లేఖలను అరెస్ట్ చేశారు.అదేవిధంగా లింగపాలెం గ్రామానికి చెందిన జొన్నాదుల తిరుమల, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేష్, గోళ్లమూడి నాగముఖేష్,కంచపోగు శ్రీనివాస్,రాయల అజయ్ కుమార్,రాయల గోపి, పల్లా గణేష్,రాయల గోపిచంద్,కందుకూరి జగదీష్, కరీంగనర్ కు చెందిన తాటికొండ రాజులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో పోట్రు ప్రవీణ్ ను ఇప్పటికే అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సీపీ సునీల్ దత్ వివరించారు.

## విప్లవానికి ఊపిరి పోసిన ఉద్యమ నాయకుడు ఓబన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జనవరి11(ప్రజా జ్యోతి):** విప్లవ నాయకుడు, వీరమరణం పొందిన ఓబన్న జయంతి వేడుకలు పట్టణంలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రేనాటి ప్రాంతంలో ఈరోజు జన్మించాడని, ఆయన సైన్యాధ్యక్షుడిగా మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించి, వీరమరణం పొందాడని సిపాయిల తిరుగుబాటులో కీలక పాత్ర పోషించి, విప్లవానికి ఊపిరి పోసినాడని తెలిపారు. ఆయన పోరాటం చారిత్రాత్మక ఘట్టంగా, నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, బ్రిటిష్ పాలన భారతీయులను అణగద్రొక్కితే, బ్రిటిష్ వాళ్ళ నుంచి భారతీయులను విముక్తి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నల్లమల అడవి ప్రాంతంలో కేంద్రంగా చేసుకొని,అక్కడ వారిని సైన్యంగా తయారుచేసి బ్రిటిష్ వాళ్ళని ముప్పు తిప్పలు పెట్టినాడని, అలాంటి నాయకుడు జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టవని అన్నారు. 39 సంవత్సరాలకి వీరమరణం పొందటం ఆయన పోరాటానికి స్ఫూర్తిదాయకమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు ఉన్నారు.

# మున్సిపాలిటీ గెలిపించుకుందాం.. అభివృద్ధిలో ముందు ఉంచుదాం... ఎమ్మెల్యే రాగమయి

- పేదోడి సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎమ్మెల్యే రాగమయి
- ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశాలు చేసిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి జనవరి11(ప్రజా జ్యోతి)** పేదోడి సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ అన్నారు. ఆది వారం పట్టణంలోని 8వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో,శీలం వెంకట్ నారాయణ వరలక్ష్మి,13వ వార్డు జవహర్ నగర్ లోని వంగల పుల్లయ్య ,కృష్ణ కుమారి ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇంది రమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తవటంతో ఆమె గృహప్రవేశం చేశారు. ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల అభివృద్ధి జరుగుతుందని, రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో మున్సిపాలి టీని గెలిపించుకుంటే అభివృద్ధిలో తిరుగు ఉండదని, ఇప్పటికే ప్రతి ఇం టికి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు రాష్ట్రానికి,రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ప్రజాపాలన అందించి, ఉత్తమ పరిపాలన అందిస్తున్నారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం ని ధులకు అభివృద్ధి కి ఇబ్బంది లేకుండా నడుస్తుందని, ఇంకా అభివృద్ధి కావాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, పట్టణంలోని 23 వార్డులను కైవసం చేసుకుంటేనే అభివృద్ధి చూసుకునే పని ఉండదని తెలియజేశారు. మహి ళలు ప్రభుత్వ పథకాలు ద్వారా ఆనంద సంబరాలు జరుపుకుంటున్నారని, ముందు ముందు కూడా ఇదే సంతోషా లతో అనేక సంక్షేమ పథకాలతో అభి వృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమి షనర్ నరసింహ,తోట సుజలా రాణి, గాదె చెన్నారావు,కమల్ పాషా, చల్ల గుండ్ల నరసింహారావు ,చల్లగుండ్ల కృష్ణయ్య,గొర్లమర్రి రామ్మోహన్ రెడ్డి, దూదిపాళ్ల రాంబాబు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మహిళలు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

# దుగ్గినేని శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**కారేపల్లి, జనవరి 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన దుగ్గి నేని శ్రీనివాసరావు గత ఐదు సంవత్సరాలు కారేపల్లి సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు నిర్వహించారు. గత 15రోజుల క్రితం పద వీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఆదివారం గేటు కారేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పూసం ఎల్లయ్య, నూతన పాలకమండలి, పంచా యతీ కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల గ్రామస్తులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రైతులకు ఎంతో ఎనలేని సేవ చేశారని ఆయన ఇంకా ముందు ముందు అత్యున్నతమైన పద వులు పొంది, ప్రజా సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నూతన పాలక మండలి సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నికాసైన మార్క్సిస్టు రేమల్ల బిక్షం

- కొండబోయిన నాగేశ్వరరావు



**కారేపల్లి, జనవరి 11, ప్రజా జ్యోతి:** జీవితాంత ఒక మ్యూనిస్టుగా, కూలి,భూమి కోసం, భుక్తి కోసం వర్గ పోరా టాలు నిర్వహించిన నికాసైన మార్క్సిస్టు రేమల్ల బిక్షం అని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య కొని యాడారు. సిపిఎం సీనియర్ నాయకులు, రేమల్ల బిక్షం(90)అయన స్వగ్రామం సింగరేణి మండల పరిధిలోని తవిసి బోడు లో ఆదివారం మరణిం చారు. రేమల్ల బిక్షం మృతి సందర్భంగా సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేలకాయలపల్లి ప్రాంతంలో పేదలకు పోడుభూమి, నివాసాలు ఏర్పాటుచేసుకొనుటకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో భూస్వాములకు వ్యతిరే కంగా పోరాడడంలో ఎర్రజెండా చేతబట్టి ఏలూరు లక్ష్మీనారాయణ,కేవల్ నర సింహారావు,శీలం రాజయ్యల సరసన ప్రజా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత రేమల బిక్షానిదని కొని ఆడారు . ఈ సంతాప సభలో సిపిఎం సీనియర్ నాయకులు మద్దెల నాగయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, యనమనగండ్ల రవిబాబు, పార్టీ శాఖ కార్యదర్శి రేమల్ల వీర స్వామి, రేమల్లె జయపాల్, రేమల్ల బాబు, సునావత్ వెంకన్న, దొంతసర్వర లాలయ్య, చింతాల రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు జనరల్ బాడీ సమావేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఆదివారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యా యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరై మాట్లాడారు, అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సంద ర్భంగా గ్రామ గ్రామాన పట్టణంలో పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్ర మాలు ఎక్కడ వివాదాలకు తావు లేకుండా సజావుగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు, ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి జరుపుకోవాలని, భారీ అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందని అన్నారు, పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం నగరం మొత్తం బైకు ర్యాలీ జరుగు తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, రాబోయే రోజుల్లో జరగబోయే జెడ్పి టిసి,ఎంపీటీసీ,మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ ఎన్నికలలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకే పోటీ ఉంటుందని,మన జాతీయ అధ్యక్షుడు ఏపీ సీఎం నారా చంద్రబాబు,ఆదేశాలతో పోటీ చేయడం జరిగితే ఉత్సాహవంతులైన యువ తకు ప్రాధాన్యత ఉంటుందని, అంతవరకు సమయమనం పాటించాలని అన్నారు, అనంతరం టిడిపి నాయకుడు షేక్ సైదా మృతి చెందిన విషయం తెలుసుకొని.నిమిషం పాటు మౌనం పాటించి సమావేశం లోని నాయకుల సహకారం తో కలిపి తక్షణసాయంగా 15వేల రూపాయలు సభలోనే మృతుడి భార్య ఖజా భీ కి అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసి రెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మందడపు సుధాకర్,అరెం వర లక్ష్మి,రామయ్య,మల్లెంపాటి అప్పారావు, ప్యారిస్ వెంకన్న, గుడెపిన్ని నాగేశ్వర రావు,మందపల్లి కోటేశ్వరరావు, మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, కామ అనిత, మంగమ్మ,లావణ్య,యూన్సీ, నున్నా నవీన్, కన్నేటి పృధ్వీ, కూచిపూడి జై, నల్లమల రంజిత్, బ్రహ్మం, 60 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు రఘునాధపాలెం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కారేపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ముగ్గుల పోటీలు, భోగి మంటలు నిర్వహించారు





**కారేపల్లి, జనవరి 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ఆది వారం సంక్రాంతి సంబ రాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సంబరాలు గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష, సర్పంచ్ పూసం ఎల్లయ్య,పాలకమం డలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, ఎర్రబోడు గ్రామపంచాయతీ సెక్రటరీ రాజే శ్వరి లు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా భోగి మంటలు వేసి గ్రామంలో చెడు పోయి అంతా కొత్త పాలకమండలి ఆధ్వర్యంలో శుభాలు జరగాలని వారు కోరారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ ముగ్గుల పోటీలలో మహిళా మణులు, యువత పాల్గొని ముగ్గులు వేశారు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో మన సాంప్రదాయాన్ని సంస్కృతులను కాపాడేవి పండగలని,ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా చెడును పారదోలి అంతా శుభాలు జరగాలని భోగిమంటలేస్తాము, రంగురంగుల రంగవల్లులతో ఇండ్ల ముందు ముగ్గులు వేసుకొని అంతా శుభాలు జరగాలని భగవంతుని కోరుకుంటాము. ఈ సాంప్ర దాయాన్ని సంస్కృతులను పెద్దలు మనకు ఇచ్చిన వరంలా భావించి అందరము కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని వారన్నారు. ఈ కొత్త పాలక మండలి గేట్ కారేపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు,గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య, గ్రామ పెద్దలు, యువతీ,యువకులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుద్దెపూడి గ్రామంలో సంక్రాంతి సంబరాలు



**వేంసూర్ జనవరి 11 ప్రజాజ్యోతి** దుద్దెపూడి సర్పంచ్ మోరంపూడి అనసూయ గారి కుమారుడు మోరంపూడి శ్రీదర్ బాబు ఉప సర్పంచ్ గార్ల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరుగుతు న్నాయి. ఈ సంక్రాంతి సంబరా లలో దుద్దెపూ డి గ్రామ ప్రజలు పిల్లలు ,పెద్దలు ఉత్సాహంగా పాల్గొంటు న్నారు. ఈ సంబరాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లల పెద్దలకు కబడ్డీ పోటీలు,స్త్రీల,పురుషులకు బెలూన్ వాక్ పోటీలు , 100 మీటర్ల పరుగు పందెం పోటీలు జరుగుతాయి, ఆదివారం ముగ్గుల పోటీలు,మరియు బెలూన్ వాక్ జరుగుతుండగా సోమవారం, మంగళవారం కబడ్డీ పోటీలు, పరుగు పందెం పోటీలు జరగనున్నాయి.ఈ సంబరాలలో ఇప్పటికే సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాల నుండి గ్రామానికి వచ్చిన వారంతా ఈ సంక్రాంతి సంబరా లలో సంతోషంతో పాల్గొంటు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడు ఇలాంటి సంక్రాంతి సంబరాలు జరగలేదు ఇప్పుడే క్రొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ గార్ల ఆధ్వర్యంలో జరుగుతుండగా దుద్దెపూడి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతీ, , పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోలాటం బృందం గజ్జె పూజ





**సత్తుపల్లి జనవరి11(ప్రజా జ్యోతి )** శ్రీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండల పరిధిలోని గౌరి గూడెం గ్రామానికి చెందిన కోలాట శిక్షణా గురువు కె .నాని పర్యవేక్షణలో 2 నెలలుగా శిక్షణ తీసుకుని , శిక్షణ పూర్తయిన సందర్భంగా25 మంది మహిళా సభ్యులచే, పట్టణములోని పోస్ట్ ఆఫీస్ రోడ్డులో గజ్జ పూజా కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. గజ్జ పూజా కార్యక్రమంలో శిక్షణ పొందిన కోలాట బృందం సభ్యులు కోలాట నృత్యాలు ప్రదర్శించి శ్రీ గణపతి ఉత్సవ కమిటీ సభ్యుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన పానేమ్ రాణి మాట్లాడుతూ మాట్లాడే అవకాశం ఇచ్చిన శ్రీ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులకు, కోలాటం నేర్పించిన గురువర్యులకు నమస్కారములు.కోలాట శిక్షణ పొందిన సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. అంతరించిపోతున్న మన సంస్కృతి సాంప్రదాయాన్ని నేటి తరానికి తెలియజేయాలని సంకల్పంతో, గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు ఇందుకు నిదర్శనం , గణపతి నవరాత్రి ఉత్సవాలకు బతుకమ్మ వేడుకలు విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న మహిళలకు కళాత్మకంగా గుర్తింపు తీసుకురావాలని, కమిటీ ఆధ్వర్యంలో కోలాటం నేర్పించి, ప్రదర్శనలు ఇవ్వాలని, నిర్ణయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళల్లో ఉన్న ఆధ్యాత్మిక భక్తి తో పాటు,మాలో ఉన్న కళా నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం కల్పించడం గర్వంగా ఉందన్నారు .సాంప్రదాయాన్ని గౌరవిస్తూ పండుగలను ఐక్యంగా నిర్వహించడం వలన కుటుంబ పరిచయాలు పెరుగుతాయనీ,టీవీ సీరియల్, సెల్ ఫోన్ కి పరిమితమైన ఈ రోజుల్లో భక్తిని పెంపొందించే విధంగా ఆటపాటలతో, నృత్య ప్రదర్శన చేయడం ద్వారా మానసిక ఉల్లాసం ప్రశాంతత ఉంటుందన్నారు. కళలను గౌరవిస్తూ, కళాకారుల గొప్పతనాన్ని సమాజానికి తెలియజేసే విధంగా కార్యక్రమాలు గణపతి ఉత్సవ కమిటీ రూపొందించడం హాట్సాఫ్ అన్నారు .నాని గురువు శిక్షణలో ప్రతి రోజు కోలాట బృందం లోని 25 మంది సభ్యులు కలిసిమెలిసి ఆప్యాయతగా కోలాట శిక్షణను పూర్తి చేసి గజ్జ పూజ నిర్వహించే ప్రదర్శన ఇవ్వడం మరిచిపోలేని అనుభూతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు హాజరవటం, చిన్నారులు పాల్గొనటం విశేషం.

## టిపిసిసి యస్ సి సెల్ రాష్ట్ర చైర్మన్ నియామకం పై హర్షం వ్యక్తం

- బొబ్బిళ్ళ పాటి బాబురావు
- కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :**ఇటీవల ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ గా మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామకంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటినుంచి కాంగ్రెస్ పార్టీకి దళితులు అనగారిన వర్గాలు అండగా ఉన్నాయని తెలిపారు బహుజన వర్గాలు ద్వారానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు అందులో భాగంగానే దళిత కాంగ్రెస్ బలోపేతం చేయడం కోసం దళితులు లో సమర్థత కలిగిన నాయకుడిగా మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ నూతన నియామకాన్ని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

## నవ శకం ఆధ్వర్యంలో, పోటీ పరీక్ష నిర్వహణ




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండల పరిధిలో ఈనెల 20వ తారీకు నవ శకం ఆధ్వర్యంలో జరిగే పోటీపరీక్షని మండలంలో ఉన్న ప్రతి స్కూలు విద్యార్థిని విద్యార్థులు ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నవ సగం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ అన్నారు ,ఈ నెల 20వ తారీకు ఎరుపాలెం జడ్పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలు జరిగే టాలెంట్ టెస్ట్ లో ఎక్కువమంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొనాలని, ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నవ శకం ఎర్రుపాలెం మండల అధ్యక్షులు మారబత్తుల మోహన్ రావు తోటపల్లి సురేష్ అంబేద్కర్ నాగరాజు ఇరుగు పుల్లారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేర ఓబన్న జయంతి సందర్భంగా వడ్డెర్ల నివాళి



**ఖమ్మం – వైరా జనవరి 11 ప్రజా జ్యోతి:**వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా వడ్డెర నాయకులు ఆదివారం భద్రాచలంలో ఓబన్న విగ్రహం ముందు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైరా ప్రాంతానికి చెందిన వడ్డెర సంఘం నాయకుడు తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, భారతదేశ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా భద్రాచలం లో ఉన్న ఆయన విగ్రహం ముందు నివాళులర్పించామని తెలిపారు. దేశ స్వతంత్రం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి తెల్లవాళ్ళ అకృత్యాలకు వ్యతిరేకంగా 18వ శతాబ్దం మధ్యలోనే తిరుగుబాటు బావుట ఎగరవేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. 1807 లో జన్మించిన ఆయన 1840వ దశకంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఆ మహనీయునికి ఘనంగా నివాలర్పించామని చెప్పారు. వడ్డే ఓబోలు స్వాతంత్ర పోరాటంతో పాటు సామాజిక న్యాయం కోసం విస్తృతంగా పోరాడారని తిరుపతి శీను తెలిపారు.

# గన్నోజు గోవిందమ్మకు తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం రచయిత్రి గన్నోజు గోవిందమ్మ కు తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం అందుకున్నారు.ఆదివారం భద్రాచలం సీతారామ కమ్మ సేవ సత్రం లో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు తాళ్లూరి పంచాక్షరయ్య, బూసి రెడ్డి శంకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది జి.జగదీశ్వరరావు ప్రసాద్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ధనాసి ఉషారాణి, మేనేజింగ్ డైరెక్టర్ యు వి రత్నం వి డి ఎం ప్రసాద్, చేతుల మీదుగా తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం అందజేశారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**కారేపల్లి, జనవరి 11, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల కాంగ్రెస్ నాయకుడు ధారావత్ వినోద్ నాయక్ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా వైరాలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ క్యాలెండర్‌లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకుల చిత్రాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలు ప్రతిబింబించేలా రూపకల్పన చేసినట్లు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, కార్యకర్తల సమష్టి కృషితో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎస్సై పుష్పాల రామారావు, ,మండల, గ్రామస్థాయి నాయకులు, యువకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రిపోర్టర్ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో అంతోటి శ్రీనివాస్ రావు



**పాలేరు ఆర్.సి జనవరి 11 ప్రజాజ్యోతి :**హైదరాబాదులో నిమ్స్ ఆసుపత్రి నందు ఇటీవల కాలుకు సంబంధించిన శాస్త్ర సికిత్స పూర్తి చేసుకొని కూసుమంచి మండల కేంద్రంలో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెలుగు దినపత్రిక విలేఖరు అంతోటి. రామ్ ను ఖమ్మం జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో అంతోటి శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గం ఆర్.సి రిపోర్టర్ కొండ శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు. వారు త్వరగా కోలుకొని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.